మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manationalistvoice.com    epaper.manationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 111 | 17 మంగళవారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



### అన్ని సమస్యలపై అవగాహనతో
# సిద్ధం కావాలి

సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే
ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
సిఎల్పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**

శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు.

వివరాలు 12లో

### ఎపిలో పదోతరగతి
# పరీక్షలు ప్రారంభం

గంట ముందుగానే కేంద్రాలకు
చేరుకున్న విద్యార్థులు
అర గంట ముందుగానే లోపలికి అనుమతి
క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి
అనుమతి
విద్యార్థులకు శుభాకాంక్షలు
తెలిపిన మంత్రి లోకేశ్



02

# మార్చి 31 వకు తెలంగాన అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి - ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు

బిఎసి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు.

వివరాలు 12లో



### బెంగాల్ షెడ్యూల్ విడుదల..
# కీలక అధికారుల బదిలీ



డిజిపి, చీఫ్ సెక్రటరీల బదిలికి ఇసి ఆదేశాలు
ఇసి తీరుపై మండిపడ్డ మమతా బెనర్జీ

**న్యూఢిల్లీ,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన గంటల వ్యవధిలోనే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన చర్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ సహా నలుగురు కీలక వ్యక్తులపై ఈసీ వేటు వేసింది. ఆయా పదవుల్లో కొత్తవారిని నియమించాలని ఆదేశిస్తూ బెంగాల్ ప్రభుత్వానికి లేఖ పంపింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను నియమించింది. మరోవైపు హోం శాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈ పదవిలో ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ని నియమించింది.

వివరాలు 12లో

### బెంగాల్, కేరళలో బిజెపి
# తొలి జాబితా విడుదల

మమతపై పోటీకి సువేందును బరిలోకి దింపి బిజెపి

**కోల్‌కతా,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**



పశ్చిమ బెంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపూర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపూర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు కూడా భాజపా 47మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది.

వివరాలు 12లో

### రాష్ట్రవ్యాప్తంగా
# 'ఫార్మర్ కిట్స్'

- పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల - 61,125 మంది రైతులకు లబ్ది జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా కార్యక్రమం-



**హైదరాబాద్,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.



02

అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు నోటీసులు
ఏప్రిల్ 30వరకు గడువు
అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
క్యూర్ పరిధిలో హౌసింగ్ పై మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష

### క్యూర్ పరిధిలో మొదటి విడత
# ఇందిరమ్మ ఇళ్లు

మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 16 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

జైనూర్ మండలం జంగాం గ్రామానికి చెందిన ఓరే రామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం రాత్రి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖీద్,సర్పంచ్ పెందూర్ అర్జున్,ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ సంజు, సబీర్, అబ్దుల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించిన పిసిఆర్ ఫౌండేషన్

**జన్నారం 16 మార్చినేషనలిస్ట్ వాయిస్**

పీసిఆర్ ఫౌండేషన్ స్థాపించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తల సేమియా బాధితుల కోసం సోమవారం జన్నారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సుమారు 50 మంది దాతల నుండి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో పీ సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్, కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,పొనకల్ సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు ఫజాల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజన్న, రజాక్, బిజెపి నాయకులు గోలి చందు, సందవేణి పవన్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.




# గ్యాస్ కొరత లేదు

**ఈ కేవైసీ తప్పకుండా చేయించుకోవాలి.**

**గ్యాస్ వినియోగదారులకు సూచనలు చేసిన ప్రియాంక గ్యాస్ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ వి. టి. విజయ్ కుమార్.**

**శంషాబాద్. మార్చ్ 16. నేషనలిస్ట్ వాయిస్**



ఇరాన్ తో ఇజ్రాయిల్. అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఏర్పడిన పరిస్థితుల కారణంగా వినియోగదారులు పాటించాల్సిన కొన్ని సూచనలను శంషాబాద్ ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ ప్రోప్రైటర్ వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ సూచించారు. ప్రతి వినియోగదారుడు తప్పకుండా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారుడు స్వయంగా ప్రియాంక గ్యాస్ సర్వీసెస్ వద్దకు రావాలని లేదా ఇళ్ల దగ్గరకు వచ్చే డెలివరీ బాయ్ మొబైల్ ఫోన్ లో ఈ యాప్ లో చేరవచ్చని సూచించారు. గ్యాస్ కస్టమర్ నెంబర్ ద్వారా లేదా మొబైల్ నెంబర్ ద్వారా లేదా ఆధార్ కార్డు నెంబర్ ద్వారా ఈ కేవైసీ చేసుకోవచ్చని సూచించారు. యుద్ధం కారణంగా ఏర్పడిన పరిస్థితులతో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సరఫరా లో కొన్ని నిబంధనలు సవరించిందని దానిని ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు . గ్యాస్ బుక్ చేసుకున్న వారికి గ్రామీణ ప్రాంతాలలో 45 రోజులలో సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని. పట్టణ ప్రాంతాలలో 25 రోజులలో డెలివరీ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. వినియోగదారులు గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన చెంది ముందస్తు జాగ్రత్తగా సిలిండర్లు బుక్ చేసుకోవడం సిలిండర్లను భద్రపరచుకోవడం లాంటి చర్యలకు వెళ్ళవద్దని సూచించారు. అవసరం మేరకే గ్యాస్ బుక్ చేసుకుని సిలిండర్లను తీసుకోవాలని వీటి విజయ్ కుమార్ వివరించారు. గ్యాస్ కొడతా ఏర్పడుతుందని పుకార్లను నమ్మవద్దని అపోహలకు గురై ముందుగానే సిలిండర్లను బుక్ చేసుకొని కృత్రిమ కొరతకు పాల్పడవద్దని సూచించారు.

# సమావేశాల నిర్వహణపై హరీష్ అసంతృప్తి కేవలం వారం రోజుల్లోనే ముగిస్తే కుదరదు

**హైదరాబాద్,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ శాసనసభ బ్జడెట్ సమావేశాల నిర్వహణ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌లో పనిదినాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఇది ప్రజా సమస్యలపై చర్చను నీరుగార్చడమేనని ఆయన ఆరోపించారు. ఈ నెల 30వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవానికి సభ నడిచేది వారం రోజులు కూడా ఉండదని హరీష్ రావు పేర్కొన్నారు. సమావేశాల మధ్యలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి వంటి పండుగలతో పాటు రెండు ఆదివారాలు వస్తున్నాయని, ఆ ఐదు సెలవు దినాలను మినహాయిస్తే చర్చకు చాలా తక్కువ సమయం మిగులుతుందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. సమావేశాల అజెండాపై క్లారిటీ ఇస్తూ, మార్చి 17 , 18 తేదీలలో గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతుందని, ఆ తర్వాత మార్చి 20వ తేదీన ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందని ఆయన వెల్లడించారు. అయితే, బ్జడెట్ వంటి కీలక అంశంపై సమగ్రంగా చర్చించే అవకాశం లేకుండా ప్రభుత్వం షెడ్యూల్‌ను కుదించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి

వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్,మార్చి16నేషనలిస్ట్ వాయిస్**

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అ÷–దదెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ÷–దదె ప్రాతిపదకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తుళ్ళూరు బ్రహ్మయ్య

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది.



# మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్డు నిర్మాణం

**మాడుగులపల్లి మార్చి 16నేషనలిస్ట్ వాయిస్**

మాడుగులపల్లి మండల పరిధిలోని గుర్రప్పగూడెం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పది లక్షల రూపాయలతో సుందర్ నగర్ కాలనీలో సీ. సీ. రోడ్డుకు సోమవారం గ్రామ సర్పంచ్ పందిరి మారయ్య గ్రామ వార్డ్ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనాకర్, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు లింగయ్య,అన్నపూర్ణ,పందిరి ముత్తమ్మ,మాజీ సర్పంచ్ కట్ట కృష్ణారెడ్డి,మల్లయ్య,ఎల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది రవికుమార్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్ధులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాద్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి దైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# బెంగాల్, కేరళలో బిజెపి తొలి జాబితా విడుదల

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్‌కు కూడా తొలి జాబితాలో చోటు దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై పోటీ చేసి ఓడిపోయిన నవ్య హరిదాస్‌ను భాజపా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది. కేరళలో మొత్తం 140 అసెంబ్లీ సీట్లకు ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనుండగా.. పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతల్లో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, 29న 142 సీట్లకు పోలింగ్ నిర్వహించనున్నారు.

మొదటిపేజీ తరువాయి

# బెంగాల్ షెడ్యూల్ విడుదల.. కీలక అధికారుల బదిలీ

ఇక, రాష్ట్ర డీజీపీ పీయూష్ పాండేను తొలగించి సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ నాథ్ గుప్తాకు ఆ బాధ్యతలు అప్పగించింది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌గా ఉన్న సుప్రతిమ్ సర్కార్‌ను తప్పించి.. అజయ్ కుమార్ నంద్‌ను నియమించింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత కోసం చేపట్టిన సమీక్ష అనంతరం వీరిని ఆ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు ఈసీ తమ లేఖలో వెల్లడించింది. తొలగించిన అధికారులను ఎన్నికలు పూర్తయ్యేంతవరకు పోలింగ్ సంబంధిత విధుల్లోకి తీసుకోవద్దని ఈసీ ఆదేశించింది. తమ నిర్ణయాలు తక్షణమే అమలు చేయాలని, దీనిపై ఈ మధ్యాహ్నం లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.అయితే, ఈసీ చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం వీధుల్లో ఆందోళన చేపడుతామని వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కాస్తా రాజకీయ దుమారం రేపుతోంది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న లెక్కింపు ఉండనుంది. ఇదిలాఉండగా ఓటర్ల జాబితా, సవరణల వంటి విషయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# ఐక్యతతోనే బలమైన సమాజ నిర్మాణం సాధ్యం

రంజాన్ పవిత్ర మాసం మానవాళికి క్రమశిక్షణ, దాతృత్వాన్ని నేర్పుతుంది

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

ఆత్మీయ ఇఫ్తార్ విందులో పాల్గొన్న సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 16.**

కొత్తగూడెం ఐక్యతతోనే బలమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణపరిధిలోని రామవరం జామా మసీద్'లో సోమవారం జరిగిన ఇఫ్తార్ విందుకు అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ఒక అద్భుతమైన మార్గమని, ఉపవాస దీక్షలు మనిషిలో ఆధ్యాత్మిక చింతనను మరియు సహనాన్ని రెట్టింపు చేస్తాయని పేర్కొన్నారు. గంగా-జమున తహజీబ్‌కు ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య ప్రేమను, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. సమాజంలో శాంతియుత వాతావరణం వర్ధిల్లాలని, పేదలకు సహాయం చేయడం ద్వారానే పండుగ పరమార్థం సిద్ధిస్తుందని ఉద్ఘాటించారు. ముస్లిం సోదరులందరూ ఈ పవిత్ర మాసంలో ఆయురారోగ్యాలతో,



సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, నాయకులు నయీమ్ ఖురేషి, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి శంకర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య విషయాలు తెలియపరుస్తూ!

## - బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం

**సుల్తానాబాద్ మార్చి-16 నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల విషయాలను తెలియపరుస్తూ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతి యువకులకు హామీలను విస్మరించడం జరిగిందని అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని వితంతు వృద్ధులకు పింఛన్లు రైతులకు రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ సకాలంలో చెల్లించాలని రుణమాఫీ సంపూర్ణంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లతో పాటు తులం బంగారం ఇవ్వాలని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు చెల్లించాలని పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామన్నారు అనంతరం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుద్యోగులకు యువతి యువకుల సమస్యలను వితంతు వృద్ధులకు పెన్షన్లను నిరుపేద ఇల్లు లేని ఇండ్లను మహిళా సమస్యలను రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, అమరగాని ప్రదీప్ కుమార్, కాసెగోని నిర్మల, కోశాధికారి కామని



రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నల్ల మనోహర్ రెడ్డి, చాతరాజు రమేష్, ఎర్రంశెట్టి మునిందర్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, యువ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, శశివర్ధన్, మల్కా భాగ్యలక్ష్మి, ఉషణ అన్వేష్, బండారి లత, దాసరి చందు, పొన్నం శ్రీనివాస్, ఐలవేణి శ్రీనివాస్, గుడ్ల వెంకటేష్, శంకర్, కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# గుడ్డి కేంద్రమా గ్యాస్ ఎక్కడ..?

# కళ్లకు నల్లనిగంతలతో వినూత్న సిపిఐ నిరసన

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

దేశంలో గ్యాస్ కొరతతో ప్రతి చోట ఖాళీ సిలిండర్ల క్యూ లైన్లు కనిపిస్తున్నా గ్యాస్ కొరతలేదని కేంద్రం చెబుతోందని, గుడ్డి ప్రభుత్వమా కళ్ళు తెరిచి నిజం చూడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా, గ్యాస్ కొరత లేదని బుకాయిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మాట్లాడుతూ.. పట్టణాలు పల్లెల్లో గ్యాస్ లేక ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. గ్యాస్ బుక్ చేస్తే బుక్ కావడం లేదన్నారు. ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తే అక్కడ క్యూ లైన్లు కనిపిస్తున్నాయన్నారు. గ్యాస్ లేకపోవడంతో కట్టెలతో వంటలు చేస్తున్నారని కొందరు ఎలక్ట్రిక్ స్టవ్ లను కొంటున్నారన్నారు. వంట చెరకు కూడా రేటు పెరిగిందన్నారు. హోటల్లు మేస్ లు కళాశాల క్యాంటీన్లు పలు వ్యాపార సముదాయాలు గ్యాస్ లేక మూతపడ్డాయి అన్నారు. కొన్నిచోట్ల టీ కొట్టు కూడా బంద్ అయ్యాయి అన్నారు. ఇంతటి ఇబ్బందికర పరిస్థితి కల్పిస్తున్న గ్యాస్ కు కొడతలేదని బుకాయించటం దారుణమన్నారు. వంట గ్యాస్ సిలిండర్ కు రూ. 60, వాణిజ్య సిలిండర్ కు రూ. 115 పెంచిందని, ఆ ధరకు కూడా దొరకటం లేదన్నారు. యుద్ధం పేరుతో పెంపును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం వారి భూభాగాలను ఆక్రమించి ముడి చమురు నిక్షేపాలను కొల్లగొట్టేందుకేనని విమర్శించారు. కేంద్రం అమెరికా ట్రంప్ కు లొంగిపోయిందన్నారు. యుద్ధం ప్రభావం తో అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని సామాన్యుడు కొనలేని పరిస్థితి ఉందన్నారు. భయంకర దాడులతో 1900 మంది మరణించారని 20,000 మంది గాయపడ్డారని వాతావరణం కాలుష్యమై ప్రజలు రోగాల బారిన పడుతున్న అమెరికా ఇజ్రాయిల్ దాడులను నరేంద్ర మోడీ ఖండించడం లేదన్నారు. ఈ వైఖరి దారుణమన్నారు. ఇండియా స్వతంత్రతను నరేంద్ర మోడీ ట్రంప్ కు తాకట్టు పెట్టారన్నారు. అమెరికా దయ పై నెల




రోజులు రష్యా సమురు ఇండియా కొనాల్సిన పరిస్థితి వచ్చిందంటే దానికి కేంద్రం వైఫల్యమే కారణమన్నారు. వెంటనే యుద్ధం ఉపసంహరించాలని గ్యాస్ ధరలను తగ్గించాలని, కొరత లేకుండా చూడాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి , పట్టణ కన్వీనర్ జయమ్మ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, శిరీష, జ్యోతి, రూప, సాయి లీల, వెంకటమ్మ, సుప్రియ,కురుమూర్తి, కృష్ణ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**


ముడుమాల్ నుండి గుడేబల్లూరు వెళ్ళే బిటి రోడ్డు గుంతలు పడ్డాయి. దింతో స్థానిక మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్యాచ్ వర్క్ పనులకు నిధులు విడుదల చేసినట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడుగు వెంకటేష్ అన్నారు. ప్యాచ్ వర్క్ పనులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడుగు వెంకటేష్ ప్రారంభించి మాట్లాడరు. ముడుమాల్ నుండి గుడేబల్లూరు వెళ్ళే రోడ్డు ప్యాచ్ వర్క్ లకు గాను నాలుగు లక్షల ఐబై వేల రూపాయలు విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ వెంకటేష్, దండ రాఘవేంద్ర, తాయప్ప, బీమ్ శంకర్, మడగూ తయాప్ప, కంద్రు లింగప్ప, కంద్రు తయాప్ప, తదితరులు పాల్గొన్నారు.



# కొమ్ముగూడ లో ఆత్రం కుటుంబ పెళ్లి వేడుకకు హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 16 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొమ్ముగూడ గ్రామంలో ఆత్రం కుటుంబానికి చెందిన పెళ్లి వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క భుజంగారావు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు భీంరావ్ సంధ్యారాణి లను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి, పెళ్లి వేడుకలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# గాయపడ్డ జర్నలిస్టు నాగేష్ కు ఇబ్రహీంపట్నం సీఐ ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం, 16 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిగ్ టివి రిపోర్టర్ ముచ్చర్ల నాగేష్ ఇటీవల న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన నాగేష్ పరిస్థితిని గూర్చి టియుడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు పరిస్థితిని అర్థం చేసుకున్న ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి మానవ దృక్పథంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ నాగేష్ ను పరామర్శించి ఆయనకు 25,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి చెరుకూరి రాజు, సురమోని బాబు, హనుమంతు సుదర్శన్, మొలుగు శ్రీను, కిషన్, గోవర్ధన్, సైదులు ఇతర యూనియన్ సభ్యులు పి.వెంకటేష్ పి.క్రాంతి, కుమార్, తదితరులు పాల్గొన్నారు



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ ప్రవీణ్ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్, మార్చి 16.**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కొత్త పేట గ్రామపంచాయతి మజీద్ లో సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచే విధంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని బిస్మిల్లా ట్రేడర్స్ అధినేత ఇస్మాయిల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రంజాన్ పర్వదినం సోదరభావం,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం సమాజానికి శాంతి,అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన బిస్మిల్లా ట్రేడర్స్ అధినేత ఇస్మాయిల్ ని సర్పంచ్ ప్రవీణ్ నాయక్ అభినందించారు. గ్రామంలో సోదరభావాన్ని పెంపొందించే కార్యక్రమాలు మరిన్ని జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,గ్రామ పెద్దలు,ముస్లిం సోదరులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులునల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు మండిపడ్డారు. సోమవారం బీజేపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సేవ్ తెలంగాణ కార్యక్రమం లో భాగంగా బీజేపీ క్రిష్ణ మండల శాఖ ఆధ్వర్యంలోతాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాని తహాశీల్దార్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాలక్షేపం చేసిందని తక్షణమే అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి విస్మరించిన సందర్భంగా వెంటనే హామీలు అమలు చేసీ ప్రజలకు న్యాయం చేయాల్సినా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జి శ్రీనివాస్ లు,ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్,చేగుంట సర్పంచ్ సంజీవ్ రెడ్డి గౌడ, ఉపసర్పంచ్ విజయ్ గౌడ, మండల ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప, మాజీ సర్పంచ్ గుంతల్ హన్మంత్రాయ, సీనియర్ నాయకులు జెంసేర్ నర్సింగప్ప, నర్సింహా చారి,కార్యదర్శి గురుపు మల్లేష్,టీ బాలరాజ్,మాజీ ఉపసర్పంచ్ లు బి శంక్రప్ప, కుమ్మరి తిమ్మప్ప,నల్లే సాయిబాన్న,తాయప్ప గౌడ్,జింకల్ నాగప్ప, మాల దేవిందరప్ప,బాలు,బూత్ అధ్యక్షులు పంతిగి చిన్న,మనివర్ధన్, జనార్ధన్ గౌడ్, అలిగేరి శివాజీ,పల్లె రమేష్,జాల తిప్పయ్య, కున్సీ కర్రెప్ప, కంద్రాయ్ రాజు, కావాలి బస్వరాజ్,గుండెల మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మ్యాజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# వంటగ్యాస్ ధరలను వెంటనేతగ్గించాలి

### - ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ఆపాలి

### - కొండు బానే ష్ సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి,

**జన్నారం 16 మార్చి (నేషనలిస్ట్ వాయిస్ )**

వంట గ్యాస్ పై ఇటీవల పెంచిన ధరలను వెంటనే తగ్గించి ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని ఆపివేయాలని తాండూరు మండలసిపిఐ కార్యదర్శి గుండు బానే పేర్కొన్నారు. సోమవారంమంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రమైన ఐబి చౌరస్తా లో రాస్తారోకో నిర్వహించి, నిరసన కార్యక్రమాలు చేపట్టారు , ఈ సందర్భంగా బానేష్ మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ఆపాలని , ప్రపంచ శాంతిని పరిరక్షించాలిని, వంటగ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని , బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని,గ్యాస్ కొరత ధరల పెరుగుదలకు బిజెపి ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడం, ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణం అవుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కోనలో అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవలసి రావడం అమెరికాకు దాసోహమై దేశ స్వార బౌమాత్యాన్ని మంటగలిపారని,యుద్ధం జరిగిన భారతదేశ వద్ద గ్యాస్ మరియు పెట్రోల్ నిలువలు ఉన్నాయని, మేకపోతు గాంభీరం చూపెట్టి ఇప్పుడు ఒకసారి గా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్యా అని అన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ, 60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడటంతో హోటల్స్ , హాస్టల్స్ మూసి వేసుకోవలసిన పరిస్థితి ఉందని ప్రజలు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , ఇది పూర్తిగా ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత రహితమైన విధానాలే కారణమని, కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనేతగ్గించాలని బ్లాక్ మార్కెట్ లను వరి కట్టాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో, నరాల ప్రహ్లాద్, సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండలం కోశాధికారి, దాసరి లక్ష్మి సిపిఐ తంగళ్ళపల్లి గ్రామ కార్యదర్శి, కొండు సాయికుమార్ సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి, కుర్సింగ తిరుపతి సిపిఐ మాదారం 3 ఇంక్లైన్ గ్రామ కార్యదర్శి, కోడి పాక భాస్కర్ సిపిఐ అచ్చుల పూర్ గ్రామ కార్యదర్శి, కరవేన కళావతి సిపిఐ తాండూర్ గ్రామ కోశాధికారి, కంబాల చందు, చదువుల దుర్గమ్మ, ఎల్లల భాగ్యలక్ష్మి, మంచర్ల భీమక్క, కందెల







రాజేశ్వరి, ఉప్పుట్ల తార, కంపెల్లి లక్ష్మి, విశ్వష్ సుశీల, కాంపల్లి సరిత, పెద్ద బోయిన మమత, పెద్ద బోయిన బాలక్క, ఉప్పుట్ల రాజమ్మ, పెద్ద బోయిన రోజా, మంచర్ల పోసక్క, ఉప్పుట్ల లక్ష్మి, కంపల్లి మంగ, ఉప్పుట్ల స్రవంతి, కాంపల్లి మమత, మేడి సాలమ్మ, మేడి స్రవంతి, పెద్ద బోయిన లక్ష్మి, మేడి బియ్యక్క, మేడి లక్ష్మి, ఇందారపు చిన్నక్క, పెద్ద బోయిన శ్రీలత, ఉప్పుట్ల మమత, మేడి వెంకటమ్మ, ఉప్పుట్ల మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కన్నుమూత




**దండేపల్లి మార్చ్-16(నేషనలిస్ట్ వాయిస్ )**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యే గా సేవాలాంధించిన అజ్మీరా గోవింద్ నాయక్ సోమవారం రాత్రి 8:00గంటల సమయం లో దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు టీడీపీ తెరాస ఎండిపెండెంట్ గా మూడుసార్లు విజయం సాధించారు

# ఏమిరెడ్డి అంతిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్యారమేష్ నాయక్

**పెద్ద అడిశర్లపల్లి మార్చి16 నేషనలిస్ట్ వాయిస్**

పెద్ద అడిశర్లపల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏమి రెడ్డిఅంతి రెడ్డి ఇటీవలే మరణించారు ఆయన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏమి రెడ్డి జైహింద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, తిరుమలగిరి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భాషిపాక రవి, అజ్మాపురం బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ రామకృష్ణ, హరీష్ రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నామిరెడ్డి అంతిరెడ్డి, వెంకట్ రెడ్డి, శివ,తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్

### కార్మికుల పట్ల పెద్ద మనసుతో ఉదారత ప్రదర్శించిన జహంగీర్ ఖాన్

### మహిళలకు చీరలు. పురుషులకు ప్యాంటు. షర్టులు అందజేసిన జహంగీర్ ఖాన్

**శంషాబాద్. మార్చ్ 16. నేషనలిస్ట్ వాయిస్**

. పవిత్రమైన రంజాన్ సందర్భంగా అందరూ సంతోషంగా ఉండాలని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసినట్లు శంషాబాద్ మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ తెలిపారు. జహంగీర్ ఖాన్ ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. దాదాపు గత 12 సంవత్సరాలుగా ప్రతి రంజాన్ పండుగ ముందు వారి శుద్ధ కార్మికులకు ఆయన కొత్త వస్త్రాలు అందజేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని కోత్వాల్ గూడ. శంషాబాద్ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న దాదాపు 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆయన సోమవారం వీటిని అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ ఖాన్ మాట్లాడుతూ మనమందరం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడానికి పారిశుద్ధ కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం మురుగు కాలువలు శుభ్రం చేయడం అండర్ గ్రౌండ్ డ్రైనేజీని శుభ్రం చేయడం వంటి పనులను వారు చేస్తుండడంతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని తెలిపారు. వారి కృషి ఫలితంగానే వీధులు పరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. అందుకే వారి సేవలకు గుర్తింపుగా ప్రతి రంజాన్ సందర్భంగా ఆడ మగ అనే తేడా లేకుండా అందరికీ దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు జహంగీర్ ఖాన్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. జహంగీర్ ఖాన్ కుటుంబం అంచలంచలుగా ఎదుగుతూ మరింత ఉన్నత స్థితికి చేరాలని పారిశుద్ధ కార్మికులు ప్రార్థించారు.





# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 16**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా వివిధ రకాల హోదాలో తమదైన శైలిలో అద్భుతమైన ప్రతిభను చూపించారు జిల్లా కలెక్టర్ గా సంఘు పాక పవిత్ర.ఎంఈఓ వస్తువుల సమీర్.డిఇఓ.ఎడ్ల సందీప్.తెలుగు టీచర్ పిఈటి.మేడి యశ్వంత్ తేజ. హెడ్మాస్టర్.క్రితిక్ తేజ.మ్యాస్ టీచర్.సంఘుపాక.రాహుల్. ఇంగ్లీష్ టీచర్ మేడి మాధవి. డ్యాన్స్ టీచర్ కొమ్ము కృతిక. ఇంగ్లీష్ టీచర్ మేడి మల్లికార్జున్ ఈ ఒక్కరోజు తమ పాఠశాలకు వారే ఉపాధ్యాయులుగా సమర్థ వర్ధంగా వారి వారి హోద వీధులు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామ శంకర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజిత టీచర్.జన్నపాల మానస టీచర్.పాఠశాల అటెండర్ వస్తువుల శివమ్మ పేరెంట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన తహసిల్దార్

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

గంపలగూడెం మండల కేంద్రంలోని శ్రీ దుర్గా గ్యాస్ ఏజెన్సీ ని గంపలగూడెం తహసిల్దార్ బి రాజకుమారి, సివిల్ సప్లైస్ డి టి శివ నాగరాజు సోమవారం నాడు తనిఖీ చేశారు . సోమవారం(16-3-2026) నాటికి గ్యాస్ ఏజెన్సీ నందు 220 సిలిండర్లు స్టాక్ ఉన్నాయి. మంగళవారం నాడు 342, బుధవారం నాడు504 సిలిండర్లు స్టాకు వస్తాయి. మండలంలో గ్యాస్ కొరత ఏమీ లేదని, ప్రజలందరికీ గ్యాస్ అందుబాటులోనే ఉందని తహసిల్దార్ వి రాజకుమారి అన్నారు.




# "వినోద్" స్మారక చలి వేంద్రం ఏర్పాటు

**కోరుట్ల, మార్చి 16:నేషనలిస్ట్ వాయిస్**


మనుషులు సజీవంగా ఉండగానే పట్టించుకోని ఈ రోజుల్లో అకాల మరణం చెందిన ఆప్త మిత్రుడి జ్ఞాపకార్థం స్నేహితులు వేసవి కాలంలో ప్రయాణీకుల దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటూ వినోద్ సేవాభావం ఆదర్శం కడదాకా కొనసాగిస్తామని స్నేహితులు ప్రతినబూనారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన మారుపాక వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందారు. ప్రతీ రోజు ఏదొక మంచి కార్యక్రమంలో పాల్గొనే వినోద్ మార్గశీలో నడవాలని స్నేహితులు నిశ్చయించుకున్నారు. అదే స్ఫూర్తితో ఈ వేసవి కాలంలో ప్రయాణించే ప్రతి ఒక్కరికి మంచి నీరు అందించాలనే సంకల్పంతో కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ మీసేవ ఎదుట వినోద్ స్మారకార్థం ఆయన తండ్రి రాజన్న చేతుల మీదుగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎప్పుడూ తోడుగా ఉంటామని స్నేహితులు భరోసా ఇచ్చారు. ఇకముందు కూడా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపడతామని స్నేహితులు ప్రతిజ్ఞ చేశారు.




# త్రివేణిలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో గల ముస్లిం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సోదరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఇఫ్తార్ ను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ మిత్రులు పరస్పరం ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ ఇంచార్జి ఎండి ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ఉపవాసం చేయడం ద్వారా మానవుల జీవితంలో ఆహార పదార్థాలకు ఆకలికి దప్పికకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోవడం తద్వారా ధనవంతులైన వారు పేదవారికి రంజాన్ తోఫా రూపంలో సహాయం చేయడం కోసం ఈ పండుగను ఆచరిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇన్చార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ 6గ్యారెంటీలు అన్ గ్యారెంటీగా మారాయి


**కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో ప్రజానీకాన్ని మోసం చేసింది...**

**లిరెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం..**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు అన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారు. నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు, హామీల పై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు .రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యాని ఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు. చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు



రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహ జ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. ఆరూ గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజల కు అండగా నిలుస్తుందని, ఎలాంటి పోరా టానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఆరూ గ్యారెంటీ ల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి, మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి. సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి, సత్తయ్య కుమార్, హరిక్రిష్ణ కమెరా వెంకటేష్ ,అజయ్, ఈశ్వర చారి జాడి రాజు, రాఘవ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాల్వల ప్రాజెక్ట్ మత్తడికి మరమ్మత్తులు చేపట్టాలని రేపు తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇరిగేషన్ కార్యాలయం వద్ద దర్నా

**ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తుంది.**

**కాల్వల ప్రాజెక్ట్ మత్తడికి వెంటనే మరమ్మత్తులు చెయ్యాలి.**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ లో జాగృతి జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఇందులో జిల్లాలో నెలకొని ఉన్న అనేక సమస్యల గురించి చర్చించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు చెయ్యాలని నిర్ణయం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్ మరియు హుజురాబాద్ నియోజకవర్గాలలో శంకరపట్నం మరియు వీణవంక మండలాల రైతులకు ఉపయోగపడే కల్వల ప్రాజెక్టు మత్తడి కొట్టుకుపోయి దాదాపు మూడు సంవత్సరాలు అయినప్పటికీ దానిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తట్టేడు మట్టి కూడ పోయ్యలేదాని వారు అన్నారు. రెండు మండలాల పరిధిలో దాదాపు పదిహేను నుంచి ఇరవై గ్రామాల ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారా ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. స్థానికులు ఎక్కువ శాతం వ్యవసాయానికి కల్వల ప్రాజెక్ట్ మీదనే ఆధారపడి ఉంటారు. మత్తడి కొట్టుకుపోయిన నాటి నుండి అటు తొంగి చూసిన నాయకులే లేరని ఇంతమంది రైతులు ప్రజలు దాని మీద ఆదారపడి జీవనం సాగిస్తున్నా ముదిరాజ్ కుటుంబాలను ఈ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని గత సంవత్సరం జాగృతి జనంబాటలో భాగంగా కవితక్క స్వయంగా కాల్వల ప్రాజెక్ట్ యొక్క పరిస్థితిని చూసి వెంటనే ప్రభుత్వాని హెచ్చరించారు అయినప్పటికీ మొద్దు నిద్రలో దానిని మరమ్మత్తులు చెయ్యలేదని అందుకే రేపు తెలంగాణ జాగృతి రైతులను కలుపుకుని ఎల్.యం.డి కాలనీ లో గల ఇరిగేషన్ కార్యాలయం ముందు దర్నా చేసి అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా మహిళ అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు బుడిగె పర్శారం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, బసవేణి రాజేందర్, గర్శకుర్తి విద్యాసాగర్, గాడిచర్ల కొమరయ్య మహిళ నాయకురాలు జంగ అపర్ణ, యండి సల్మ బశెట్టి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# ఐదవ రోజు కొనసాగిన ఎన్ ఎస్ ఎస్ శిబిరం

## పచ్చదనం.. పరిశుభ్రత పై అవగాహన

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 16**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు నిర్వహించారు.సోమవారం ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరంలో భాగంగా చెత్త తొలగించడం,జిల్లా పరిషత్ పాఠశాల నుండి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్, పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉషా అనిల్ రావు, గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కళాశాల సిబ్బంది బాలసైదులు, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, వెంకన్న,జ్యోతి,పద్మజ,ప్రమీల,సంధ్య, సునీత,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.





# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన 29 వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల 29వ వార్డ్ నందు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకి మరియు బాలింతలకి అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తనిఖీ చేసి మంచి పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు మరియు బాలింతలకు అందించాలని అంగన్వాడి టీచర్ నీ కోరిన 29 వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు.





# ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడి ట్రంప్ ఆగడాలపై స్పందించాలి

**దేశంలో గ్యాస్ కొరతకు బీజేపీ ప్రభుత్వం వైఫల్యమే కారణం.**

**హిట్లర్ కు పట్టిన గతే ట్రంప్ కు పట్టక తప్పదు.**

**సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ పై,చమరు సంస్థలపై బాంబుల దాడులు చేస్తున్నాడని, ట్రంప్ హిట్లర్ ను తలదన్నేలాగ ఒక నియంతలా వ్యవహరిస్తున్నాడని ట్రంప్ కు హిట్లర్ కు పట్టిన గతే పట్టక తప్పదని,అమెరికా, ఇజ్రాయిల్ ఒక్కటై ఇరాక్ పై చేస్తున్న దాడుల వల్ల మన దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ట్రంప్ ఆగడాలపై మౌనం వీడి స్పందించాలని, సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా యుద్ధం,దేశంలో గ్యాస్ కొరతకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ చౌరస్తాలో సోమవారం సిపిఐ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ ల కొరతతో రాబోయే రోజుల్లో మళ్లీ కట్టెల పొయ్యిలే దిక్కని సూచిస్తూ కట్టెల పొయ్యిని అంటించి, గ్యాస్ సిలిండర్ లను ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు. ట్రంప్ యుద్ధోన్మాదానికి, దేశంలో గ్యాస్ కొరతకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండవ సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ప్రపంచ దేశాలపై తన ఆదిపత్యాన్ని చలాయించాలని చూస్తున్నాడని, తానే రాజు, మహారాజులాగ వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఇరాన్ లోని చమురు నిక్షేపాలపై క్షిపణులతో దాడులు చేస్తూ అయిల్ కొరతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ట్రంప్ ప్రపంచ నియంత హిట్లర్ లా వ్యవహరిస్తూ, కలియుగ రావణసురుని లా తయారయ్యాడని విమర్శించారు. ట్రంప్ ఆగడాలు తగ్గించుకోవాలని,స్వంత దేశంలో కూడా తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఇంతా జరుగుతున్నా మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగా




ఉండటం సరికాదని, ట్రంప్ విధానాలపై స్పందించాలన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ దొరకని స్థితి నెలకొందని, గ్రుహావసరాలకు 45 రోజులకు గాని సిలిండర్ రావడం లేదని, వాణిజ్య అవసరాలకు సిలిండర్ లు దొరకక కట్టెల పొయ్యిలు తప్ప వేరే మార్గం లేకుండా పోయిందన్నారు. హోటళ్లు ఇతర వాణిజ్య వ్యాపార వర్గాలకు పూర్తిగా సిలిండర్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని, ట్రంప్ యుద్ధోన్మాదంతో ప్రపంచం తిరోగమణ స్థితిలోకి వెళుతుందని,ఇప్పటికైనా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ పై యుద్ధం నిలిపివేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బీర్ల పద్మ,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, మచ్చ రమేష్,కొట్టే అంజలి, తెరాల సత్యనారాయణ,సిపిఐ నగర నాయకులు గామినేనీ సత్యం, భారతి,కూన రవి, నగునూరి రమేష్,బాకం ఆంజనేయులు, చెంచలమురళి, ఆవునూరి రమేష్, బాపురెడ్డి, విష్ణు, రజిత, స్వప్న, సుజాత, రవళి తదితరులు పాల్గొన్నారు

# కార్మిక ప్రయోజనాలను,కార్మిక చట్టాలను,హక్కులను హరించివేసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**లేబర్ కోడ్ లను అమలు చేయబోమని అసెంబ్లీ తీర్మానం చేయాలి**

**ఆర్.జనార్ధన్,ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక వర్గ ప్రయోజనాలకు ఏమాత్రం కూడా ఉపయోగపడని,కార్మికుల శ్రమను యాజమాన్యాలు యదేచ్చగా దోపిడీ చేయడానికి ఉపయోగపడే 4 కార్మిక వ్యతిరేక కోడ్ లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలుకు పూనుకుండా వెంటనే అమలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే బీ జే పీ పతనం తప్పదని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ హెచ్చరించారు.సోమరం 4 లేబర్ కోడ్ ల అమలును వెంటనే వెనక్కి తీసుకొని పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్.టి. యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి కలెక్టర్ కార్యాలయం ముందు ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,బీ జే పీ ప్రజా ప్రయోజనాల కోసం ఎప్పుడూ కూడా ఆలోచించడం లేదని,రైతులకు మేలుచేస్తాయని చెప్పి మూడు రైతు చట్టాలను తెస్తే రైతాంగం త్రిప్పి కొట్టారని,మోడీ బీ జే పీ వెనక్కి తీసుకోక తప్పలేదని,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాలరాయడం కార్మిక వర్గం తీవ్రంగా ప్రతిఘటించాలని అన్నారు.ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు లు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్ లు కార్మికులను చట్టబద్ధంగా,ఎదురు లేకుండా దోచుకోవడానికే ఉపయోగపడుతాయి తప్ప వారి సంక్షేమం కోసమే కావని అన్నారు.వేతనాలు పెంచాలని,సమాన పనికి సమాన వేతనం,శాశ్వత ఉద్యోగాలు,మెరుగైన వేతనాలు,సౌకర్యాలు లేకుండా చేయడమే లేబర్ కోడ్ ల,ప్రభుత్వాల,యాజమాన్యాల ఉద్దేశ్యం అని అన్నారు. 4 లేబర్ కోడ్ లను ఏ పరిస్థితుల్లో కూడా అమలు చేయకుండా ఐ ఎఫ్ టి యు పెద్ద ఎత్తున పోరాడుతుందని,ఐక్య ఉద్యమాలు నిర్మిస్తుందని అన్నారు.ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి. యు అనుబంధ యూనియన్ ల నాయకులు కల్లెపు చంద్రయ్య,బుషే శ్రీశైలం,బుగ్గ నర్సింహులు,కొంగరి సాయిరామ్,పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ,బీబీనగర్ నర్సింహులు,సుంచు అంజయ్య,కడకంచి అంజయ్య,కడకంచి బీరయ్య,ఊరడి రామ చంద్రు,పోతగల్ల నర్సింహులు,గోరుగంటి ముత్యాలు,బండి సిద్ధులు,మొద్దుల మహేందర్,కోయ బాబు,జూకంటి చంద్రయ్య, కొజ్జిగ వీరయ్య,పోతగల్ల బాలయ్య,పి.సుధాకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యసభ సభ్యురాలు కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుక చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన

**- రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,**

**వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

రాజ్యసభ సభ్యురాలు కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుక చౌదరి సోమవారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా మున్సిపల్ నూతన వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు సోదరుడు కట్ల సంతోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కట్ల సంతోష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని ,వైరా మున్సిపాలిటీలో రాజ్యసభ నుంచి నిధులు కేటాయిస్తానని తెలిపారు, కట్ల సంతోష్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని , యువకుడు ఉత్సావంతులు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా మంచి పేరుందని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ కె ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్కోరుట్ల న్యూస్ (మార్చ్ 16)**

:సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎస్ జె అండ్ ఎస్పి టెలిఫోన్ బీడీ కంపెనీ యందు బీడీ కార్మికులకు మరియు యాజమాన్యం స్టాప్ కు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం బీడీ కార్మికులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి రక్త పరీక్షలు నిర్వహించడం సంపూర్ణ సురక్ష మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు దాదాపు 20 మందికి పైగా రక్త పరీక్ష నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే మేనేజర్ సంతోష్ మరియు ఔట్రీచ్ వర్కర్లు నాగరాజు రమ్య ప్రేమ్ శంకర్ లక్ష్మి బీడీ యాజమాన్యం పటేల్ అశ్మఖ భాయ్ పటేల్ ఉర్వేశ్ భాయ్ పటేల్ అక్షయ్ కుమార్ పటేల్ మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**స్థానిక సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్**

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో సోమవారం మాక్స్ విజన్ హాస్పిటల్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ ప్రారంభించారు.గ్రామ ప్రజలు వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అదేవిదంగా ఏదైనా కంటి సమస్యలు ఉంటే హాస్పిటల్ వారు ఉచితంగా ఆపరేషన్ చేసే సౌకర్యం కూడా ఉందని తెలిపారు.గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శిరీషా గారిని మరియు ఈ క్యాంప్ ఏర్పాటు చేయించిన కళ్లేపు లావణ్య, ను సర్పంచ్ సమానిచారు ఈ వైద్య శిబిరంలో వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.




# ప్రజావాణి ఫిర్యాదులను అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**వనపర్తి జిల్లా కలెక్టర్ అదర్స్ సురభి**

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 34 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు ఇంటిపై దాడికి బండి సంజయే కారణం

**తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలి**

**నేషనలిస్ట్ వాయిస్ / తుంగతుర్తి**



ఈరోజు హైదరాబాదు లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటి పై బిజెపి మతోన్మాద గుండాలు కార్యకర్తలు దాడి చేయటం ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటు అని తుంగతుర్తి నియోజకవర్గ టీపీసీసీ సోషల్ మీడియా మూడ్ మోహన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా నూతనకల్ మండల కేంద్రం లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీభవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడిన విషయానికి నిన్న ఎమ్మెల్యే మందుల సామెలు పత్రికా సమావేశంలో వివరించిన మతోన్మాద ఉగ్రవాదులు కొందరు దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడానికి నిజంగా పిరికిపంద చర్య అని ఈ దాడికి పూర్తిగా కేంద్రమంత్రి బండి సంజయ్ బాధ్యత వహించాలని తక్షణమే మందుల సామిల్ కి క్షమాపణ చెప్పాలని లేనియెడల తన ఇంటిని దళిత సంఘాలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముట్టడించి ఊరుకునేదే లేదని గతంలో తుంగతుర్తి లో జరిగిన విషయాన్ని బండి సంజయ్ మర్చిపోయాడ అనే విషయాన్ని మళ్లీ గుర్తు చేయాల్సి వస్తుందని తన పాదయాత్రలో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే అర్వపల్లి లో జరిగిన ఘటన మళ్లీ పునరావృత్తమైదాని తుంగతుర్తి నుండి కరీంనగర్ వరకు కవాతు నిర్వహించి తన రాజకీయ సమాధి దళితుల ద్వారానే చేయడం జరుగుతుందని హెచ్చరించారు ఇకనైనా బండి సంజయ్ అనే ఒక మత ఉగ్రవాది ఇలా ఒక దళిత ఎమ్మెల్యే పై తన అల్లరి ముఖాలను పంపించి దాడి జరిగితే మేము కూడా ఊరుకోమని త్వరలో తగిన బుద్ధి చెబుతామని కేంద్రంలోని ప్రధానమంత్రి ఇలాంటి చిల్లర పనికిమాలిన వారి మంత్రి పదవులు తక్షణమే భర్తరఫ్ చేయాలని కోరారు.


# సమయపాలన పాటించండి

**- ప్రాథమికంగా ఆరోగ్య కేంద్రాన్ని**

**తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ శ్రీరామ్**

**నేషనలిస్ట్ వాయిస్/, చిన్నశంకరంపేట:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిఎంహెచ్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని అటెండెన్స్ రిజిస్టర్, ల్యాబ్ రికార్డులను, తనిఖీ చేశారు. ఓపికేంద్రం, మందుల స్టోర్ గదిని, పరిశీలించారు. ఈనెల28 వ తేదీ నుండి చిన్న శంకరంపేట ఆరోగ్య కేంద్రానికి స్పెషలిస్ట్ వైద్యులు ఆర్తోపెడిత్రియ్టాషియన్, చిన్న పిల్లల డాక్టర్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ సాధారణ వ్యాధుల నిపుణుడు మహిళా వైద్య నిపుణులు, డాక్టర్ కాన్సర్, బీపీ, షుగర్ పంపడం జరుగుతుంది డీఎంహెచ్ఓ శ్రీరామ్ తెలిపారు. కాబట్టి అన్ని గ్రామాలలోని పైన చెప్పిన వ్యాధులు ఉన్నవారిని సర్వే ద్వారా గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని కి తీసుకొని వచ్చి చికిత్స అందించాలని ఆదేశించారు. ఇట్టి క్యాంపు నిర్వహణ కోసం యాక్షన్ ప్లాన్ ప్రకారం ఎలా క్యాంపు నిర్వహించడం తయారు చేసుకోవాలని డాక్టర్ సాయి సింధుకు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, సిహెచ్ఓ యాదగిరి రావు, నిర్మల, బుజ్జి సూపర్వైజరులు, వనిత, అనిత నర్సింగ్ ఆఫీసర్స్, నర్సిములు, ల్యాబ్ టెక్నీషియన్, తదితరులు పాల్గొన్నారు..



# ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత

**ఇబ్రహీంపట్నం, 16 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, నందివనపర్తి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ముచర్ల. నాగేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగాయపడి ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 2003-04 బ్యాచ్‌కి చెందిన పదోవ తరగతి మిత్రులు హాస్పిటల్‌లో గాయపడిన మిత్రుడు నాగేష్ నీ పరామర్శించి వైద్య ఖర్చుల కోసం 10,000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.



# ఖమ్మం డిపో నుంచి వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు ప్రత్యేక బస్సులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 16**

ఖమ్మం: భక్తులకు శుభవార్త. తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ (టీజీఎస్ ఆర్టీసీ) ఖమ్మం డిపో నుంచి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో జరిగే ఏడు వారాల వెంకన్న స్వామి దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు.భక్తులు భారీగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్న నేపథ్యంలో, ఖమ్మం డిపో నుంచి ప్రతి శుక్రవారం రాత్రి ప్రత్యేక డీలక్స్ బస్సు నడపాలని నిర్ణయించారు. ఈ బస్సు ఖమ్మం నూతన బస్టాండ్ నుండి ప్రతి శుక్రవారం (20-03-2026) రాత్రి 8.00 గంటలకు బయలుదేరి, శనివారం తెల్లవారుజామున 2.00 గంటలకు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటుంది.భక్తులందరూ స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం ఉదయం వాడపల్లి నుంచి తిరిగి బయలుదేరి ఖమ్మం చేరుకుంటారు. ఈ సర్వీసుకు రానుపోను పూర్తి ట్రిప్ ఛార్జీ పెద్దలకు రూ.900, పిల్లలకు రూ.470గా నిర్ణయించారు. ఖమ్మం, వైరా, తల్లాడ, కల్లూరు పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.మరింత సమాచారం కోసం 9136446666 నంబర్‌కు ఫోన్ చేస్తే వివరాలు అందించడంతో పాటు ఇంటి వద్ద నుంచే సీటు బుకింగ్ సౌకర్యం కూడా కల్పిస్తారు. అలాగే ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ కోసం టీ జీ ఎస్ ఆర్టీసి.ఆన్లైన్ టిక్కెట్ బుకింగ్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీఎస్



# ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

- యూనియన్ల కతీతంగా హాజరై మద్దతు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు
- ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్
- ఖమ్మం ప్రెస్ క్లబ్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 16:**

జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి







కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రామలయాన్ని ఎండోమెంట్ పరిధిలో తీసుకోవాలని అధికారులకు వినతి - సర్పంచ్ ప్రవీణ్ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 16.**

బయ్యారం మండలం గంధంపల్లికొత్తపేట గ్రామంలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామాలయ అభివృద్ధి కోసం సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య ఇచ్చిన సిఫారసులేటర్ ను వారికి అందించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ఆలయాన్ని ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తీసుకుని సెక్షన్ 43 రిజర్వేషన్ చేయించి, ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఈ అంశంపై స్పందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరింటెండెంట్,ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులను త్వరలోనే మంజూరు చేయించి ఆలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామంలోని పురాతన రామాలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అన్ని వసతులు కల్పించాలనే సంకల్పంతో కృషి చేస్తున్న సర్పంచ్ ను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవము

**నెక్కొండ 16 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవము (సెల్ఫ్ గవర్నమెంట్ డే) పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు కార్యాలయం సిబ్బంది పాత్రలను స్వయంగా నిర్వహిస్తూ పాఠశాల వ్యవహారాలను నిర్వహించారు. తరగతులను బోధించడం, పాఠశాలలో క్రమశిక్షణను పాటించడం, పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కావడం వంటి బాధ్యతలను చేపట్టి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వం, బాధ్యతాభావం, సమన్వయం వంటి గుణాలను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి నాయకులుగా ఎదగాలంటే చదువుతో పాటు బాధ్యతలను నిర్వహించే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ ఆర్ ఆనంద రావు, డీఈఓ బి మన్విక్, ఎంఈఓ జె హర్షవర్ధన్, ప్రిన్సిపాల్ జి ఆదిత్యతో పాటు ఉపాధ్యాయులు సహస్ర, శంశీర్, గౌతమ్, సిదీప్, ఈశ్వర్, విహాన్ ఆదిత్య, జహనవి, సౌమ్య, శైవల్ రెడ్డి, శైలేష్ రెడ్డి, రాంచరణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పాఠాలు బోధించి ఆనందం వ్యక్తం చేశారు.



# అభిషేక్ అగస్త్య మర్యాద పూర్వకంగా కలిసిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 16**

సోమవారం ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ,ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, వేసవిని దృష్టి లో ఉంచుకొని ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు,పలు డ్రెయినేజీ,రోడ్లు, విద్యుత్ లైన్స్, స్థంబాల సమస్యలు రాకుండా సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించించడం జరిగింది,అనంతరం పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు, అందరూ సమిష్టిగా పనిచేసి స్వచ్ఛ ఖమ్మం సాధించాలని కోరడం జరిగింది




# ఈద్గా ఖబ్రస్థాన్ చదును!

## - కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్

**సుల్తానాబాద్, మార్చి-16 నేషనలిస్ట్ వాయిస్**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో భాగంగా సోమవారం స్థానిక ఈద్గా ఖబ్రస్తాన్ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ జెసిబి బ్లేడ్ బండితో చదును చేయించారు. అంతేకాకుండా మున్సిపల్ సిబ్బందిచే ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ప్రార్థనలో పాల్గొంటారని, ఈద్గా ఖబ్రస్తాన్ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి చదును చేయించినట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీలు సంతోషాలతో జరుపుకోవాలని కఠోర ఉపవాస దీక్షలో ఉండి అల్లా కు ప్రార్థించడం వల్ల ఈ ప్రాంతం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ తో పాటు ఈద్గా ఖబ్రస్తాన్ అధ్యక్షులు ఫహీం, ఉపాధ్యక్షులు నయీం, సభ్యులు సంధాని, బాబర్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ కు, పహీమ్, నయీమ్ కృతజ్ఞతలు తెలిపారు..





# స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

- రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్
- ఖమ్మంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16 :**

స్త్రీలు సాధికారత సాధించి స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడటం సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని యూపిహెచ్ కాలనీలో 'సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్' (సిడిఏ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ జీవితాలను మరింత స్థిరంగా మార్చుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచన ఉందని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను సిడిఏ సంస్థ ముందుగా చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఎనోష్ కుమార్ ను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తమ వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల సహాయంతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు ఆదారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, టీఎన్జీవో గెజిటెడ్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు ఇంజం కృష్ణార్జునరావు, కర్లకుంట దావీదు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.





# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 16.**

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బయ్యారం మండలంలోని కొత్తపేట,గంధంపల్లి గ్రామాలలో సోమవారం ఎక్సైజ్ ఎస్ఐ జి.మౌనిక ఆధ్వర్యంలో గుడుంబా అమ్మకం దారులపై దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న నలుగురు ముద్దాయిల నుండి (08) లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, గుడుంబా అమ్ముతున్న పసుపులేటి సరోజన,శీలం రజిత,ఓట్టెం రాంబాయి,బానోత్ పద్మ వారిపై కేసు నమోదు చేసి,వారిని బయ్యారం తహశీల్దార్ నాగరాజు ముందు బైండోవర్ చేశారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మధు,కానిస్టేబుళ్లు శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రానికి డైనింగ్ టేబుల్ కుక్కర్ బహుకరించిన కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

సోమవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ మారుతీ నగర్ లో వున్న అంగన్వాడీ కేంద్రానికి నిత్యావసరం అయినా డైనింగ్ టేబుల్ మరియు కుక్కర్ ను బహుకరించిన 29 వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు .ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, కళ్లెం శేషి రెడ్డి, కొక్కు రాజు,ఏపూరి తరుణ్ అంగన్వాడీ కేంద్ర ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకి 18 వేయిల వేతనం నిర్ణయించాలి!!

- 48 గంటల ధర్నా లో సిఐటియు నాయకుల డిమాండ్!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లకి ఫిక్స్ వేతనం 18000గా నిర్ణయించాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని మరీకుంట ధర్నా చౌక్ లో ఈ రోజు సిఐటియు ఆధ్వర్యంలో 48గంటల ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్యన్ రమేష్, మండ్ల రాజు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత, బుచ్చమ్మ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లును 10 సంవత్సరాల కాలం పాటు మోసగిస్తే విసిగి చెందిన ఆశ వర్కర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి గెలిపించి రెండు సంవత్సరాల పూర్తయి నేటికీ ఆశా వర్కర్లకి ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకపోవడం సిగ్గుచేటని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 16 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకి ఫిక్స్ వేతనం నిర్ణయించి వారికి సరిపడా బడ్జెట్ను కేటాయించాలని ఫిక్స్ వేతనం 18000గా నిర్ణయించి జీవో జారీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 1500 రూపాయలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న పారితోషికాలతో కలిపి ఇవ్వాలని కోరారు. ఆరు నెలల పిఆర్సి ఏరియల్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి ఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకుంటే బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తీసుకోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయకపోతే




ఆశా వర్కర్ల ప్రతాపం చూపించవలసి వస్తుందని, ఆశ వర్కర్ల యొక్క సహనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షించొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్,జిల్లా నాయకులు నందిమళ్ళ రాములు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గిరిజమ్మ, దేవమ్మ చెన్నమ్మ అనిత, ఇందిరా, తార, గోవిందమ్మ, లత, శాంతమ్మ, బాలకృష్ణమ్మ, భాగ్యమ్మ, శ్యామలమ్మ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్

అంత్యక్రియలకు అవసరమైన ఖర్చులను నాయకుడు మాద్రి పృథ్వీరాజ్
ఆర్థిక సహాయం అందించి మానవతా విలువలను చాటారు

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్:**

పటాన్చెరు మండలం ముత్తంగి జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని కర్దనూర్ గ్రామం ఎల్లమ్మ గుడి వద్ద నివసిస్తున్న వృద్ధ దంపతుల్లో ఒకరు అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందగా, ఆయనకు ఎవరూ లేకపోవడంతో స్థానిక కర్ధనుర్ గ్రామస్తులు సహాయం కోరారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎండీర్ ఫౌండేషన్ వెంటనే స్పందించి మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది.వృద్ధురాలు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాని సమయంలో ఎండీర్ ఫౌండేషన్ ముందడుగు వేసి మానవతా సేవను చాటుకోవడం స్థానికులు ప్రశంసించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, అవసర సమయంలో సహాయం అందించిన మాద్రి పృథ్వీరాజ్ గారికి మరియు ఎండీర్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.







# భూములు త్యాగం చేసిన రైతులను విస్మరించిన బీటీపీఎస్ యంత్రాంగం

- ప్రజలమౌలిక ఏర్పాట్లలో ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం విఫలం...
- ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు మాజీ జెడ్పిటిసి దుర్గ వినతి

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 16, పినపాక ప్రతినిధి.**

మణుగూరు : భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరుగుతుందని, బీటీపీఎస్ యంత్రాంగం అన్నదాతల గ్రామాలలో ప్రజలకు మౌలిక ఏర్పాట్లలో ప్రభుత్వం, తోపాటు,ప్లాంట్ యాజమాన్యం విఫలం ఘోరంగా వైఫల్యం చెందిందని, మణుగూ రు మాజీ జడ్పీటీసీ శ్రీమతి పాల్వంచ దుర్గ అన్నారు.ఈ మేరకు ఆమె సోమవా రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన కు వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం దుర్గా మాట్లాడుతూ, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (దీబూ) స్థాపన సమయంలో భూములు కోల్పో యిన ప్రభావిత గ్రామాల్లోని భూ నిర్వాసి తులకు అలాగే,చిక్కుడుగుంట గ్రామ ప్రజ లు తమ భూములు, ఇళ్లు, ఆలయాలు, జీవనాధారాలు త్యాగం చేశారని, కానీ ఇప్పటికీ ప్రభుత్వం మరియు ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాక నీటి మూటలు గ మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తాగునీటి కొరతను తొలగించేందుకు బీటీపీఎస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు ప్రజలకు ఉప యోగపడకుండా నిర్వీర్యమైపోయన్నారు. గోదావరి నది నుండి వచ్చే కలుషిత నీరు తాగి ప్రభావిత గ్రామాల ప్రజలు అనా రోగ్యా నికి గురవుతున్నారని, ప్రజలకు ఉపయోగించాల్సిన, సి ఎస్ ఆర్ నిధులు పక్క జిల్లాలకు తరలిపోతున్నాయని ఆరోపించారు. ఓ వైపు ప్లాంట్ నుండి వెలువడే ఫ్లై యాష్, దుమ్ము, వ్యర్థా వలన గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులతో పాటు, పంటల నష్టం వంటి ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు మణుగూరు నుండి ఎటురు నాగారం రహదారి, గ్రామ అంతర్గత రహ దారులు దారుణంగా ఉన్నాయన్నారు. రోజువారీ ప్రయాణం ప్రాణహానికరంగా మారిందని.మౌలిక వసతుల లోపంతో కనీసం వీధి దీపాలు కూడా వెలగని పరిస్థితి నెలకొందన్నారు.



గ్రామాలలో అప్రశుద్ధ వాతావరణంతో చెత్త, దోమల సమస్యలు ప్రజల కంటినిండా నిద్రపోని పరిస్థితి ఉందని ఇదేనా పాలకుల ఇచ్చిన అభివృద్ధి అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు ప్లాంట్ యాజమాన్యం స్పందించి గ్రామ స్తుల సమస్యలను పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి లాంటి యాజమాన్యం అందించే సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసితుల గ్రామాలకు వినియోగించాలని, దుర్గా డిమాండ్ చేశారు.

# వర్షిత పరామర్శించిన కేతినేని హరీష్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

ఖమ్మం తెలుగుదేశం పార్టీ 31వ డివిజన్ ( 3 టౌన్ ) అధ్యక్షులు ఓర్సు కృష్ణ మనవరాలు వర్షిత ( 22 ) కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు వారి స్వగృహం 2వ అంతస్తు నుండి జారి కింద పడింది, కూరపాటి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వర్షితను అడహగ్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి, వర్షిత త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో చింతనిప్పు నాగేశ్వరరావు , టి జైరామ్ , వాసిరెడ్డి భాస్కరరావు , తాళ్లూరి నారాయణరావు గారు తదితరులు ఉన్నారు.



# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 16**

ఖమ్మం : శ్రీ రామకృష్ణ విద్యాలయం లో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (విహే) సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ లెర్నింగ్ సెంటర్ ( కంప్యూటర్ ల్యాబ్ ) ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది . ఈ సందర్భంగా. దేవకి వాసుదేవ రావు అధ్యక్షతన , వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ తమ సేవా కార్యక్రమాలను విస్తరించుకుంటూ ఖమ్మం గుట్టల బజార్ (3 టౌన్) లోని శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రాంగణంలో తమ మూడవ కేంద్రాన్ని ప్రారంభించింది . ఈ డిజిటల్ లెర్నింగ్ సెంటర్ గ్రోయల్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేయబడింది . అలాగే కొన్ని కంప్యూటర్లను అభయ ఫౌండేషన్ సహకారంతో రేగళ్ల రేక్సనోర్డ్ సంస్థ ప్రాయోజితం చేసింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివనాధుల శ్రీనివాస్ ( షీ టీం ) , బాలాజీ హాస్పిటల్స్‌కు చెందిన డా. గుగులోత్ శ్యామ్ కుమార్ మరియు పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు , 32వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి డోన్వన్ సరస్వతి రవి నాయక్ పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా డా. గుగులోత్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరానికి విద్యార్థులకు ప్రాయోగిక కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం అని పేర్కొన్నారు . తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు . అలాగే రామకృష్ణ విద్యాలయం విద్యార్థులకు తన ఆసుపత్రిలో ఉచిత వైద్య సంప్రదింపులు అందిస్తానని హామీ ఇచ్చారు . సర్కిల్ ఇన్స్పెక్టర్ శివనాధుల శ్రీనివాస్ , షీ టీం సభ్యులతో కలిసి విద్యార్థులు , తల్లిదండ్రులు మరియు సిబ్బందికి షీ టీం సేవలు మరియు మహిళలు , బాలికల భద్రతపై అవగాహన కల్పించారు . విద్యార్థుల తల్లిదండ్రులు , శ్రేయోభిలాషులు మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .





# స్కూలు యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి - జనసేన నాయకులు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి16)**

స్కూలు యాజమాన్యం పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ఇటీవల అర్ధమండలి హనుమాన్ దీక్ష స్వీకరించిన విద్యార్థులను స్కూల్ లోకి అనుమతించకుండా అవమానకర రీతిలో వ్యవహరించిన పట్టణంలోని నిఖిల్ భరత్ స్కూల్ యాజమాన్యం పైన ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో వ్యక్తిగత ఇష్టాలు, వివక్ష, కుల మతాలకు అతీతంగా అందరిని సమానంగా గౌరవించాలని, ఎవరిని కించపరిచేలా వ్యవహరించకూడదని తెలియజేశారు.రేపటి పౌరులను తయారు చేయాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులు దీక్ష స్వీకరిస్తే 21 రోజులు సెలవు తీసుకోవాలని బలవంతంగా వారితో లీవ్ లెటర్ రాయించడం అమానుషం అన్నారు.దీక్ష స్వీకరించడం ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, భక్తి భావం పెంపొందడం తో పాటు ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని, ఎవరికి నచ్చిన మతం వారు పాటించడంలో పాఠశాల యాజమాన్యానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని, ఇది తమ విశ్వాసాలను ఇతరులపై రుద్దడమేనన్నారు. తమ సంస్కృతి సంప్రదాయాలను అగౌర పరిచేలా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న నిఖిల్ భరత్ స్కూల్ యాజమాన్యం తీరును విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు గమనిస్తున్నారని, పేరెంట్స్ తమ పిల్లలను అందరిని సమానంగా చూసే పాఠశాలల్లో మాత్రమే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి స్కూలు యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అధిక ఫీజులు, పుస్తకాలు, ట్యూషన్లు, స్టడీ అవర్స్ పేరుతో అదనపు డబ్బులు వసూలు చేసే పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎలుగందుల అజయ్ కుమార్, బండి రమాదేవి ,అబ్బూరి ఆనంద్, కోటగిరి అరుణ్ గౌడ్, మ్యాడారపు మారుతి,పర్రె సంతోష్ ,వన్నెల రాకేష్,లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ఎమ్మెల్యే జయ రాములు ఇంటి ఎదురుగా దుర్గంధం వాసన

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా కేంద్రంలో దివంగత మాజీ బిసిఎమ్మెల్యే జయ రాములు ఇంటి దగ్గర 50 సంవత్సరాల క్రితం ఇచ్చిన పురా తణ కాలువ నిర్మాణం చేశారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కాలువ నిర్మాణం గురించి 33 వ వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు ప్రజాప్రతినిధికి తెలిపిన పట్టించుకోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు మున్సిపల్ నల్ల కరెంట్ బోర్ వృధాగా ఉన్నదని బోరు లో నీళ్లు ఉన్నాయని హ్యాండ్ పంపు బిగిస్తే ప్రజలకు నీళ్లు త్రాగడానికి ఉపయోగాల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు 33 వ వార్డు సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి బాలకృష్ణ ఇంటి లో కి వార్డు చుట్టుపక్కల ఉన్న ప్రజల ఇళ్లలోకి పందికొక్కులు విష సర్పాలు ఎలుకలు ఇండల్లోకి వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ చైర్మన్ వార్డు ఈ పరిస్థితి ఉంటే వనపర్తి లోమిగతా వార్డుల పరిస్థితి ఏవిధంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు కాలువ గురించి మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మున్సిపల్ కమిషనర్ పై అధికారులపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజా భవన్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవికి ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు తూట్లు పొడుస్తున్నారని? ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి వనపర్తి లో అన్ని వార్డులను తనిఖీ చేసి మురికి కాలువ చెత్తను పరిశుభ్రంగా చేయవలసిందిగామురికి కాలువలపై రేకుల షెడ్లు వేసుకున్నారని 33 వ వార్డులో సిసి రోడ్డును కబ్జా చేసి రోడ్డును హైట్ గా నిర్మించి కబ్జా చేసి రేకుల షెడ్ లు నిర్మించుకున్నారని వాటిని తొలగించాలని ఆయన కోరారు ఏది ఏమైనా చట్టంలో అందరు సమానులేనని రోడ్లను మురికి కాల్వలను షెడ్లను నిర్మించి కార్లు పార్కింగ్ చేసుకోవడానికి అద్దెలకు ఇచ్చుకున్నారని అట్టి వాటిని తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు వనపర్తి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లోకాయుక్త హైదరాబాద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఖాదర్ పాష. చెప్పారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు రామ్మోహన్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

...



# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలి

## గాజుల ఆంజనేయులు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

**నేషనలిస్ట్ వాయిస్రామన్నపేట మండలం మార్చి 16**


యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు పెంచి 40 కోట్ల బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయాలని రామన్నపేట మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న మండల కమిటీ సభ్యులను పూలమాలలు వేసి వారి దీక్షకు మద్దతుగా ఒకరోజు సంఘీభావం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 400 మంది ఒపి ద్వారా వైద్యం కోసం వచ్చేవారు 30 పడకల ఆసుపత్రి ఉండడం వలన వారికి వైద్యము అందుట లేదు ప్రతి విషయాన్నికి నల్లగొండకు,హైదరాబాదుకు రాస్తున్నారు కావున ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో 40 కోట్లు కేటాయించి ఆస్పత్రిని 100 పడకలుగా పెంచాలని డాక్టర్లను నియమించాలని నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మండల కమిటీ సభ్యులకు మద్దతు తెలుపుతూ కల్లుగీత కార్మిక సంఘం పూర్తిగా దీక్షలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కునూరు మల్లేశం, కోశాధికారి మునుకుంట్ల లెనిన్, పల్లె సత్యం, తోర్పునూరి శ్రీనివాస్, గుండాల ప్రసాద్, కునూరు గణేష్,అంతటి సత్తయ్య, బావండ్లపల్లి సత్యం, అంతటి నరసింహా, తాళ్లపల్లి జితేందర్, గుడిసె మల్లేశం, గంగాదేవి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్సీ సబ్సిడీ రుణాలకు ఆహ్వానం

## మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 16.**




కొత్తగూడెం తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్యచరణ ప్రణాళిక 2025-26 ప్రకటించింది. ఈ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతీ, యువకులు ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025- 26 సంవత్సరానికి గాను బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాల కొరకు ఇవి టూ వీలర్, ఇవి త్రీ వీలర్ సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ.ఏ.ఎస్.ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మొత్తం 276 యూనిట్ల గాను రూ.265.28 లక్షల సబ్సిడీతో ప్రణాళికలు తయారు చేసి రూ 1 లక్ష వరకు గాను 90% సబ్సిడీ, రూ.2 లక్షల గాను 80% సబ్సిడీ, రూ. 2 లక్షల నుండి రూ.4 లక్షల వరకు 70% సబ్సిడీతో రూ.4 లక్షలు ఆపైన ఎంచుకోదగిన పథకాలకు 60% సబ్సిడీతో బ్యాంకుల ద్వారా రుణాలను అందజేస్తారని తెలిపారు. స్వయం ఉపాధి పథకాలను ఎంచుకునే వారికి 21 నుండి 50 సంవత్సరాలు లోపు వయసు ఉండాలని వ్యవసాయ అదారిత పథకాలను ఎంచుకునే వారికి 21 నుండి 60 సంవత్సరాలు వయసు ఉండాలని పేర్కొన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000 పట్టణ ప్రాంతం వారికి రెండు రూ.2,00,000 మించకుండా ఉండాలని పేర్కొన్నారు. కావున అర్హత ఆసక్తి గల అభ్యర్థులు టి జి ఓ బిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ద్వారా ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,పాస్ ఫోటో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు ,సదరం సర్టిఫికేట్ అంగవైకల్యం కోటాలో అర్హత కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం సౌరశక్తి సోలార్ పంప్ సెట్ కొరకు కనీసం 2 ఎకరాల భూమి కలిగి ఉండాలి బోర్వెల్ నీటి సదుపాయము కలిగి ఉన్న విధంగా పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించాలి. ఈవి టూ వీలర్ వాహనాల కోసం ఎస్సీ వ్యవస్థాపకులు గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అన్నారు జొమాటో , స్విగ్గి ,రాపిడో, ఊబర్ వంటి క్లైమ్ చేయడానికి సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రం నందు దరఖాస్తు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియ మార్చ్ 17 నుండి 24 మార్చి వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అట్టి నమోదు చేసిన ఆన్లైన్ అప్లికేషన్ ఫామ్ హార్డ్ కాపీలని రూం నెంబర్ ఎస్ 1, రెండవ అంతస్తు ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్, ఐ డి ఓ సి కార్యాలయం నందు సమర్పించాలని వారు తెలిపారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

## పోలీస్ అధికారులు,కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 16.**

కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ హెచ్ ఓ లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు.ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటి సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# మణుగూరుకు ప్రకృతి అందించిన అరుదైన జ్ఞాపకాలలో రథం గుట్ట

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 16, పినపాక ప్రతినిధి.**

కాకతీయ రాజుల పరిపాలనలోరథం గుట్ట గొప్ప ప్రాచుర్యాన్నిపొందిన ఔషధాల సెలయేరుకొన్ని వందల అడుగుల ఎత్తు తోమన మణుగూరు కే అందాన్ని ఇచ్చే ఈ ఎత్తైన గుట్ట చుట్టూ దట్టమైన అడవితో పకృతి అందాలతో వర్షాకాలంలోజలపాతాలతో పరవాళ్ళు తొక్కుతూ జన సమూహాలతో సందడి చేస్తూపర్వాటకులను ఆనందింప చేస్తుంది.కాకతీయ రాజుల చరిత్రలో ఈ ప్రాంతం గొప్ప ప్రాచుర్యంతో పాటు వనమూలికలకు కేంద్రంగా పేరు తెచ్చుకుంది రథం గుట్ట పై నుండి పారిన నీరు సర్వ రోగాల నివారిగా పేరుగాంచింది. అందుకే కాకతీయ రాజులు ఈ ప్రాంతం నీరుపై మక్కువ చూపుతూ ఈ నీళ్లను మంచినీరుగా ఉపయోగించుకొని సకల రోగాలకు దూరంగా ఆరోగ్యవంతులుగా ఉండడానికి రథం గుట్ట నీరు దివ్య ఔషధంగా ఉపయోగించుకునే వారటఇక్కడి నీరును గుర్రాల ద్వారా వరంగల్ ఖిలాకోటకు ప్రతిరోజు సైనికుల ద్వారా సరఫరా చేయించుకునే వారనిపూర్వీకుల ప్రచారంలో ఉన్నట్లు తెలిసింది. వరంగల్ వేయి స్తంభాల గుడి నుండి వరంగల్ ఖిల్లా ద్వారా రాజమార్గము కోట గడ్డ వరకు ఉన్నట్లు జులాజికల్ సర్వే లో తేలినట్టు తెలిసింది అందుకే ఈ ప్రాంతమంతా ఎక్కడా లేనటువంటి వనమూలికలు ఔషధాల చెట్లు ఉండడం గొప్ప విశేషం, రామగిరి ఖిలాకోట రథం గుట్ట లో ఉన్న ఔషధాల వనమూలికల చెట్ల పరిరక్షణకు ఆనాటి కాకతీయ రాజులు సైనిక పహారా పెట్టినట్లు సమాచారం రథం గుట్ట పురాణాల ఇతిహాసాలలో రావణాసురుడు సీతాదేవిని పర్ణశాల నుండి తన రథం ద్వారా శ్రీలంకకు తీసుకపోయే మార్గమధ్యంలో రథం గుట్ట నివారించుటలో భాగంగా కొన్ని వందల అడుగుల ఎత్తుకు తిరిగి రథాన్ని ఢీకొన్నట్లు పురాణాల ప్రచారంలో ఉంది అంతేకాదు రథం గుట్ట పై భాగాన సీతమ్మ వారి వెంట్రుకలు గుర్తులు ఉన్నట్లు తెలిసింది. శాస్త్రీయమైన పురాణాలలో రథం గుట్ట సీతమ్మ వారి ఏడుపులకు తట్టుకోలేక ఎంత పెరిగిన




రావణాసురుడు గుట్టను ఢీకొని వెళ్లాడని నిదర్శనంగా గుట్టపై భాగాన రథచక్రాల గీరికలు ఉన్నాయని పూర్వపు ప్రచారం కూడా కలదు. ఏది ఏమైనా ఎంతో గొప్ప చరిత్ర కలిగిన రథం గుట్ట మన మణుగూరు ప్రాంతానికి మన మణుగూరు కే గర్వకారణంగా రాతి గుట్టగా నిలవడం పకృతి మనకు అందించిన అరుదైన విశేషంగా శాస్త్రీయంగా భావించవచ్చు. ఇటీవలనే ప్రభుత్వము మణుగూరు అర్బన్ పార్కుగా తీర్చిదిద్దడంతో పాటు పర్వాటక కేంద్రంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించుటకుచర్యల్లో భాగంగా 4 కాటేజీలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. కొన్ని వందల ఎకరాలలో దట్టమైన ఫారెస్ట్ ఏరియాలో రథం గుట్ట ప్రాచుర్యం మణుగూరు ప్రజలకు పర్వాటకులకు రానున్న రోజుల్లోప్రకృతి పచ్చదనముతో మంచి పార్కుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కె తలమానికంగా నిలవబోవటంమన మణుగూరు జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలవపోవడం గొప్ప వరంగా భావించవచ్చు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్) మార్చి 16, పినపాక ప్రతినిధి.**

యుద్ధం వెంటనే నిలిపివేయాలని,యుద్ధం వద్దుబి శాంతి ముద్దు, పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ జాతీయ ,రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నాడు మణుగూరు ప్రధాన రహదారి సిపిఐ కార్యాలయం ఎదుట ఎర్రజెండా చేత పట్టుకొని, గ్యాస్ ధరలు తగ్గించాలి, యుద్ధం వద్దు బిశాంతి ముద్దు అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని యుద్ధం మూలంగా అనేకమంది ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రాణ నష్టమే కాకుండా అన్ని రకాలుగా ఆర్థికంగా మానసికశీగా ఇబ్బంది గురి చేస్తున్నారని దేశాల ఆధిపత్య పోరాటం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ట్రంప్ చేస్తున్న కుటిల రాజకీయాలకు స్వస్తి పలకాలని, ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోవాలని దేశాల మధ్య సమన్వయం కొరవడి ఆధిపత్య పోరాటం జరుగుతుందని దీనివలన భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తప్పమన్నారు. ఇప్పటికే యుద్ధం మూలంగా దేశంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా గ్యాస్ నిల్వలు పూర్తిగా పడిపోయాయని ప్రధానంగా ఎల్పిజి గ్యాస్ దొరకక అనేక హాస్టల్స్, కళాశాలలో హోటల్స్ పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చిందని, ఒక గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయిందని, ఇండ్లలో మహిళలు గ్యాస్ దొరకదేమైనా భయంతో అనేక ఆందోళన చెందుతున్నారని, భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెట్రోల్ డీజిల్ కూడా పెరిగే ప్రమాదం ఉందని, వీటన్నింటికీ యుద్ధమే కారణమని ఇప్పటికైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దీని పై జోక్యం చేసుకోవాలని, ఐక్యరాజ్యసమితి ద్వారా శాంతి చర్చలు జరిపి యుద్ధాన్ని నిలిపివేసేలా చర్యలు చేపట్టాలని, అప్పుడే అందరికీ మంచి జరుగుతుందని ప్రపంచ శాంతి చేకూరుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి మాట్లాడుతూ గతంలో మొదటి ప్రపంచ యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం పర్యవసానం ఇప్పుడు అనుభవిస్తున్నామని యుద్ధం ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుందని తక్షణమే ప్రధానమంత్రి జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపే చర్యలు చేపట్టాలని అప్పుడే ప్రజలందరికీ మంచి చేకూరుతుందని ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో




భారత్ సతమతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ నివారించే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు గ్యాస్ ధరలను తగ్గించి అందరికీ అందుబాటులో తీసుకొచ్చి విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు తోట రమేష్,రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య వి నాయుడు మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క,కోడిమెళ్ళసుజాత మాజీ సర్పంచ్ బాడిష సతీష్, కార్యవర్గ సభ్యులు అదెర్ల రాములు, బొజ్జ సదానందం, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,కన్నెబోయిన ప్రసాద్, నోముల రవి. ,గోపిశెట్టి శివయ,, బోశెట్టి సంపత్,యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, ౼జ మురళి,రంజిత్ పైడయ్య రవి శ్రీను బాబురావు వెంకన్న నరసింహారావు నరసయ్య బాబురావు, శీను లక్ష్మణ్,సుశీల, అదెర్ల రేణుకలియశోద,రమణ,దేశబోయిన నరేష్,దేశబోయిన సహదేవ్,నోముల రమేష్,పల్లపు వెంకటేశ్వర్లు ,నాగరాజు,దుర్గ,, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 563 నిర్మాణం పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. భారత జాతీయ రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణానికి సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్ పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వరంగల్ నుండి కరీంనగర్ వరకు 89 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ ఏడాది జూలై 31 లోగా నిర్మాణం పూర్తి చేసేందుకు లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. భారత జాతీయ రహదారి సంస్థ, రెవిన్యూ అధికారులు సమన్వయంతో భూసేకరణ తదితర సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. దాదాపు 90 శాతం పనులు పూర్తయినందున మిగిలిన పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి-హుస్నాబాద్ రహదారి నిర్మాణంపై సమీక్ష**

కొత్తపల్లి-చిగురుమామిడి, చిగురుమామిడి-హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనుల పురోగతిపై రోడ్లు, భవనాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్షించారు. రెవెన్యూ, పంచాయతీ, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్ అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని భూ సేకరణ, ఎలక్ట్రిక్ స్తంభాల తొలగింపు, పునర్నిర్మాణం తదితర అంశాలపై చర్చించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణ పనుల గురించి ప్రతివారం సమీక్షిస్తానని వెల్లడించారు. సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహచారి, డి.ఈ రాజశేఖర్ ఉన్నారు.




## సిరిసిల్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఆడెపు చంద్రకళ నియామకం

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 16**

మున్సిపల్ కౌన్సిల్లో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఆడెపు చంద్రకళ ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని 23వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు చంద్రకళకు అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. అనంతరం ఆడెపు చంద్రకళ మాట్లాడుతూ.. తనకు కాంగ్రెస్ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో భాగమవుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా ఆర్టీఏ సభ్యులు సంగీతం శ్రీనాథ్, 14వ వార్డు కౌన్సిలర్ వెంగళ లీల లక్ష్మీనర్సు, 22వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు, 32వ వార్డు కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం, 4 వ వార్డు కౌన్సిలర్ లయక్ సుల్తానా, జిల్ల ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు, మాజీ కౌన్సిలర్ ఆడెపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




## ముదిరాజులు , బెస్త , చేపల విక్రయదారులకు ప్రయోజనకరంగా కేంద్ర ప్రభుత్వ పథకం

### సిఎస్ సి వి ఎల్ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల అనిల్ కుమార్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

మత్స్యకారులకు, ఆక్వా రైతులకు ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన కింద తక్కువ వడ్డీకే బ్యాంక్ లోన్ లు , ఇన్సూరెన్స్ , సబ్సిడీలు , శిక్షణ వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా ఇట్టి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు సి ఎస్ సి వి ఎల్ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేముల అనిల్ కుమార్ తెలిపారు మల్కాపూర్ లోని సి ఎస్ ఎస్ సి సెంటర్ లో మత్యకారులకు ధ్రువీకరణ పత్రాలను అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎఫ్ డి పి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నేరుగా చేపల క్రయ విక్రయాలు బహిరంగ మార్కెట్ లో రిజిస్ట్రేషన్ , ఇ-వేలం , మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. దీని ద్వారా చేపలు పట్టడం , విక్రయించే ముదిరాజులు , బెస్త ఇట్టి రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వారి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవడానికి ఎంతో దోదపడుతుందన్నారు.. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్యకారులు దగ్గరలోని సి ఎస్ సిసెంటర్ లో తమ పేర్లను నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాలని సూచించారు. మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపే ఇట్టి పథకాన్ని తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ కి ,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజావాణికి142 దరఖాస్తుల రాక

### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 16**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 56, డీఆర్డీఓకు 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ

### ఐడీఓసీ లో ఆవిష్కరించిన కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 16**

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులతో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఎస్ సీ, బీ కాం, బీఏ తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కే శారద అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కే వై కరుణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు



# ఎంపీఓగా ఘనకోట శ్రీధర్ నియామకం

**కాల్వ శ్రీరాంపూర్, మార్చి 16 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఘనకోట శ్రీధర్‌కు మండల పరిషత్ పరిపాలనా బాధ్యతలు అదనంగా అప్పగించారు. అధికారుల ఉత్తర్వుల మేరకు సోమవారం కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు.మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనా వ్యవహారాల్లో అనుభవం కలిగి ఉండటంతో ఘనకోట శ్రీధర్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. మండల స్థాయిలో జరుగుతున్న పరిపాలనా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనకు అవగాహన ఉండటంతో బాధ్యతల నిర్వహణ సజావుగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.మండల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ, మండల పరిషత్ కార్యాలయ కార్యకలాపాల సమన్వయం వంటి బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమై మండల పరిషత్‌కు సంబంధించిన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. మండల పరిపాలన సజావుగా కొనసాగేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# సిలబస్ పై అవగాహన కోసమే బ్రిడ్జ్ కోర్స్

**తిరువూరు నేషనలిస్ట్ వాయిస్.**

వచ్చే విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువ బో ఏ విద్యార్థులకు సిలబస్ పై అవగాహన కల్పించి పది పరీక్షలకు ముందస్తుగా సన్నద్ధం చేయడానికే విద్యాశాఖ ప్రస్తుతం 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సును కొత్తగా ప్రవేశపెట్టిందని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎం రాంప్రదీప్ అన్నారు. సోమవారం సాయంత్రం తిరువూరు లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో బ్రిడ్జి కోర్సు గురించి అవగాహన కల్పించి రాంప్రదీప్ మాట్లాడారు. అనంతరం పాఠశాల లైబ్రరీకి తాను రూపొందించిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రజని, చెన్నారావు, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.




# మూల్యాంకనం సకాలంలో పూర్తి చేయాలి

## బోర్డు అధికారిచే ప్రత్యేక శిక్షణ

## డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

**వరంగల్/నెక్కొండ 16 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా పట్టణ కేంద్రంలోని లాల్ బహదూర్ జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంప్ లో మూల్యాంకన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారి రాజన్న అన్నారు. రెండవ రోజు వరంగల్, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు చెందిన ఇంగ్లీష్, గణితం, సివిక్స్, తెలుగు, హిందీ 5 సబ్జెక్టులు మూల్యాంకన ప్రక్రియను పరిశీలించడానికి వచ్చిన బోర్డు ప్రత్యేక అధికారి క్యాంపులో తీసుకుంటున్న జాగ్రత్తల గురించి సిబ్బందిని ప్రశంసించారు. ఎల్బీ కళాశాలలో సిబ్బంది శిక్షణలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్, మూల్యాంకన సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. స్క్రూటినైజర్లకు పలు సూచనలు చేస్తూ మూల్యాంకనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి తెలియజేసారు. ప్రతీ రోజు ఒక్కో స్క్రూటినైజర్ 150 పేపర్ల పరిశీలన చేయాలని, ఛీఫ్ ఎగ్జామినర్, విషయ నిపుణులు మూల్యాంకనమును పర్యవేక్షించాలని అన్నారు. మూల్యాంకన కేంద్రంలో సెల్ ఫోన్ల వినియోగం నిషేధించబడిందని కావున ఛీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో సిబ్బంది నియామకం, బెంచీల ఏర్పాట్లు, గాలి, నీరు తదితర అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులు రాజన్న మాట్లాడుతూ మూల్యాంకనంలో బోర్డు నిబంధనల మేరకు ఎటువంటి తప్పిదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు వివరించారు. క్యాంపు మూల్యాంకనంలో టోటలింగ్, బబ్లింగ్ తదితర తప్పులు దొర్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 18 నుండి రెండవ దశ, 20 నుండి మూడవ దశ వివిధ సబ్జెక్టుల మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ క్యాడర్ల మూల్యాంకన అధికారులు పాల్గొన్నారు.




# మమ్ములను కనికరించి వదిలేయండి సారు అని వేడుకుంటున్న ట్రాక్టర్ యాజమానులు

- దుర్భరంగా మారుతున్న ట్రాక్టర్ యజమానుల జీవనస్థితి....
- పనులు లేక పేరుకుపోతున్న ఫైనాన్స్ కిస్తీలు...
- ఇల్లు గడవని స్థితిలో కొందరు ఇబ్బందులు పడుతున్న మరికొందరు...
- అమ్మగారిపల్లి, అమేర్ధ పంచాయతీల్లో తిరుగుతున్న ట్రాక్టర్లు...
- చింతిర్యాల పరిసర ట్రాక్టర్ల యజమానులకే తిప్పలు...

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 16, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం :దేవుడు వరమిచ్చిన... పూజారి కరుణించిని విధంగా ట్రాక్టర్ల యజమానుల పరిస్థితి నెలకొని ఉందని ట్రాక్టర్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవనాధారం కోసం అనేక అప్పులు చేసి ట్రాక్టర్లు కొనుక్కొని కుటుంబాలను పోషించుకుందామని ఆశపడిన వారి పరిస్థితి రోజురోజుకు దీనంగా మారుతోందని పలువురు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోకొంత కట్టి మిగిలిన మొత్తాన్ని ఫైనాన్స్ కంపెనీల ద్వారా అప్పులు తీసుకొని ట్రాక్టర్లు కొనుగోలు చేసిన యజమానులు చేతినిండా పని లేక ట్రాక్టర్లు తిరగక వాటి కిస్తీలను కట్టలేని దుస్థితికి చేరుతున్నారు. ప్రధానంగా చింతిర్యాల, గొల్లగూడెం, చింతిర్యాల కాలనీ, ఆనందపురం, సీతారామపురం పంచాయతీలలోని ట్రాక్టర్ యజమానులు గత కొన్ని నెలలుగా ఎటువంటి తోలకాలు లేక వాహనాలను ఇండ్ల వద్దే ఉంచుకొని దొరికిన చోటల్లా అప్పులు చేసి కిస్తీలు కట్టేవారు కొందరైతే కుటుంబాలు ఎల్లక ట్రాక్టర్ కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ చేసినవారికి ట్రాక్టర్లను అప్పచెప్పేవారు మరికొందరు ఉన్నారు. ఎద్దుకు పుండు బాధా...కాకికి కడుపులో మంట అన్న సామెతల ట్రాక్టర్ల నిర్వాహకుల పరిస్థితి నెలకొని ఉంది. వారి బాధలను చూసిన ఓ ప్రజాప్రతినిధికి కనికరం కలిగి నాలుగు రోజులు వారికి పని కల్పించుకునేలా ఆయనకున్న పలుకుబడిని ఉపయోగించి అవకాశం కల్పించినప్పటికీ ట్రాక్టర్ల యజమాను దాన్ని కూడా ఉపయోగించుకునే పరిస్థితి లేకుండా పోవడం కడు విచారకరమైన అంశం.

### గోదావరి ఇసుకను తోలేది వారు కుబేరులయ్యేందుకా...?

అశ్వాపురం మండలంలో కొన్ని పంచాయితీలు గోదావరి పరివాహక ప్రాంతాలలో ఉంటాయి. ఈ పంచాయతీలలో ఉన్న కొందరు సామాన్య ట్రాక్టర్ల యజమానులు ఆ గోదావరి నుండి సహజ సిద్ధంగా ఏర్పడిన ఇసుకను మండలంలోని ప్రజల అవసరాలకు కొంత సేకరించుకుని పొట్ట పోసుకునేందుకు రవాణా చేస్తుంటారు. ఇలా వారు చేసేది కోట్లు కూడా పెట్టుకుని కుబేరులు అయ్యేందుకా...అంటే ముమ్మాటికి కాదనే సంగతి పలువురికి తెలుసు. ఈ గోదావరి పరివాహక ప్రాంతాలలో ట్రాక్టర్లు నడుపుకునేవారికి కనీసం సకల సౌకర్యాలు కలిగిన భవంతులైన ఉన్నాయా...? ఉదాహరణకి ఈ ట్రాక్టర్లతోని గోదావరి నుండి అరకొర ఇసుకను తోలుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తికి కనీసం ఉండేందుకు కూడా సరైన నివాసయోగ్యమైన ఇల్లు కూడా లేదు. ఇది జగమెరిగిన సత్యం. ఎంతో కాలంగా రాజకీయాల్లో ఉంటున్న ఇలాంటివారు రాజకీయాలను ఉపయోగించుకుని సహజ వనరులను దోచుకోవచ్చు. కానీ వారు అలా ఎప్పుడు చేయలేదు. కేవలం సమాజంలో ఇంకొకరిపై ఆధారపడకుండా జీవనం సాగించేందుకే ట్రాక్టర్ల నిర్వహణను చేపడుతూ జీవిస్తున్నారు. అయితే కొన్ని శాఖల అధికారులు వీరి జీవనస్థితిగతులను చూసి సహకరించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాల వలన ఎవరి విధులను వారు చేయాల్సి వస్తుందనడంలో సందేహం లేదు. లిఇప్పటికైనా జిల్లా, మండలంలోని అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు ట్రాక్టర్ల నిర్వహణ చేపట్టుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న వారిని దృష్టిలో ఉంచుకొని వాళ్లు ట్రాక్టర్లు నడుపుకుంటున్న తీరు ఆదాయానికా అవసరాలు తీర్చుకునేందుకా అనే విషయాన్ని సమగ్రంగా విచారణ చేపట్టి వారికి సహకరిస్తే కొన్ని కుటుంబాలకు మేలు చేకూర్చే వారం అవుతామని పలువురు అంటున్నారు. దుర్భరంగా మారుతున్న ట్రాక్టర్ యజమానుల జీవనస్థితి.పనులు లేక పేరుకుపోతున్న ఫైనాన్స్ కిస్తీలు ఇల్లు గడవని స్థితిలో కొందరు ఇబ్బందులు పడుతున్న మరికొందరు అమ్మగారిపల్లి, అమేర్ధ పంచాయతీల్లో తిరుగుతున్న ట్రాక్టర్లు చింతిర్యాల పరిసర ట్రాక్టర్ల యజమానులకే తిప్పలు అశ్వాపురం :దేవుడు వరమిచ్చిన... పూజారి కరుణించిని విధంగా ట్రాక్టర్ల యజమానుల పరిస్థితి నెలకొని ఉందని

ట్రాక్టర్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవనాధారం కోసం అనేక అప్పులు చేసి ట్రాక్టర్లు కొనుక్కొని కుటుంబాలను పోషించుకుందామని ఆశపడిన వారి పరిస్థితి రోజురోజుకు దీనంగా మారుతోందని పలువురు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోకొంత కట్టి మిగిలిన మొత్తాన్ని ఫైనాన్స్ కంపెనీల ద్వారా అప్పులు తీసుకొని ట్రాక్టర్లు కొనుగోలు చేసిన యజమానులు చేతినిండా పని లేక ట్రాక్టర్లు తిరగక వాటి కిస్తీలను కట్టలేని దుస్థితికి చేరుతున్నారు. ప్రధానంగా చింతిర్యాల, గొల్లగూడెం, చింతిర్యాల కాలనీ, ఆనందపురం, సీతారామపురం పంచాయతీలలోని ట్రాక్టర్ యజమానులు గత కొన్ని నెలలుగా ఎటువంటి తోలకాలు లేక వాహనాలను ఇండ్ల వద్దే ఉంచుకొని దొరికిన చోటల్లా అప్పులు చేసి కిస్తీలు కట్టేవారు కొందరైతే కుటుంబాలు ఎల్లక ట్రాక్టర్ కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ చేసినవారికి ట్రాక్టర్లను అప్పచెప్పేవారు మరికొందరు ఉన్నారు. ఎద్దుకు పుండు బాధా...కాకికి కడుపులో మంట అన్న సామెతల ట్రాక్టర్ల నిర్వాహకుల పరిస్థితి నెలకొని ఉంది. వారి బాధలను చూసిన ఓ ప్రజాప్రతినిధికి కనికరం కలిగి నాలుగు రోజులు వారికి పని కల్పించుకునేలా ఆయనకున్న పలుకుబడిని ఉపయోగించి అవకాశం కల్పించినప్పటికీ ట్రాక్టర్ల యజమాను దాన్ని కూడా ఉపయోగించుకునే పరిస్థితి లేకుండా పోవడం కడు విచారకరమైన అంశం.

గోదావరి ఇసుకను తోలేది వారు కుబేరులయ్యేందుకా...?

అశ్వాపురం మండలంలో కొన్ని పంచాయితీలు గోదావరి పరివాహక ప్రాంతాలలో ఉంటాయి. ఈ పంచాయతీలలో ఉన్న కొందరు సామాన్య ట్రాక్టర్ల యజమానులు ఆ గోదావరి నుండి సహజ సిద్ధంగా ఏర్పడిన ఇసుకను మండలంలోని ప్రజల అవసరాలకు కొంత సేకరించుకుని పొట్ట పోసుకునేందుకు రవాణా చేస్తుంటారు. ఇలా వారు చేసేది కోట్లు కూడా పెట్టుకుని కుబేరులు అయ్యేందుకా...అంటే ముమ్మాటికి కాదనే సంగతి పలువురికి తెలుసు. ఈ గోదావరి పరివాహక ప్రాంతాలలో ట్రాక్టర్లు నడుపుకునేవారికి కనీసం సకల సౌకర్యాలు కలిగిన భవంతులైన ఉన్నాయా...? ఉదాహరణకి ఈ ట్రాక్టర్లతోని గోదావరి నుండి అరకొర ఇసుకను తోలుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తికి కనీసం ఉండేందుకు కూడా సరైన నివాసయోగ్యమైన ఇల్లు కూడా లేదు. ఇది జగమెరిగిన సత్యం. ఎంతో కాలంగా రాజకీయాల్లో ఉంటున్న ఇలాంటివారు రాజకీయాలను ఉపయోగించుకుని సహజ వనరులను దోచుకోవచ్చు. కానీ వారు అలా ఎప్పుడు చేయలేదు. కేవలం సమాజంలో ఇంకొకరిపై ఆధారపడకుండా జీవనం సాగించేందుకే ట్రాక్టర్ల నిర్వహణను చేపడుతూ జీవిస్తున్నారు. అయితే కొన్ని శాఖల అధికారులు వీరి జీవనస్థితిగతులను చూసి సహకరించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాల వలన ఎవరి విధులను వారు చేయాల్సి వస్తుందనడంలో సందేహం లేదు. లిఇప్పటికైనా జిల్లా, మండలంలోని అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు ట్రాక్టర్ల నిర్వహణ చేపట్టుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న వారిని దృష్టిలో ఉంచుకొని వాళ్లు ట్రాక్టర్లు నడుపుకుంటున్న తీరు ఆదాయానికా అవసరాలు తీర్చుకునేందుకా అనే విషయాన్ని సమగ్రంగా విచారణ చేపట్టి వారికి సహకరిస్తే కొన్ని కుటుంబాలకు మేలు చేకూర్చే వారం అవుతామని పలువురు ట్రాక్టర్ యజమానులు అంటున్నారు.

# విద్యార్థుల కోట్ల స్కాలర్షిప్&ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

- రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 15శాతం బడ్జెట్ కేటాయించాలి.
- విద్యారంగం సమస్యలపై వెంటనే రాష్ట్రం స్పందించాలి.
- ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్

**ఇబ్రహీంపట్నం, 16 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డిజిల్లా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ మాట్లాడుతూ. విద్యార్థుల సమస్యలపై ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.




# మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ మృతి పట్ల ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దిగ్భ్రాంతి

**జన్నారం 16 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**




ఖానాపూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అజ్మీరా గోవింద్ నాయక్ మృతి పట్ల నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. గోవింద్ నాయక్ తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గుర్తు చేసుకుంటూ ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన మృతి తీరని లోటని, ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సి కొత్తూరు చెరువు సికం భూమి కబ్జా దానిపై విచారణ చేయాలని డీటీ కి మెమోరాండం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 16.**

చర్ల తాసిల్దార్ కార్యాలయంలో డిటీ ముదరాజు కి మెమోరాండం ఇస్తూ ఉప్పరిగూడెం పంచాయతీ పరిధిలో కత్తి గూడెం రోడ్డు పక్కన గల చెరువు శిఖరం కొంత భూమిని గిరినేతరులు కబ్జా చేసి అనుభవిస్తున్నారని ఆరోపించారు.మండలంలో అనేక ప్రభుత్వ భూములు వలస గిరిజనేతరులు షెడ్యూల్ ఏరియా ఎల్టిఆర్ ఒకటి బై 70 చట్టం విరుద్ధంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని గోదావరి పరివాహక ప్రాంతాల లో గతంలో పని చేసిన శ్రీనివాసులు తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్వే చేసి బోర్డులు ఏర్పాటు చేశారని ఆ భూములపై రెవెన్యూ అధికారులు ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని ప్రశ్నించారు.భూస్వాముల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములపై త్వరలోనే ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడుతామని ఈ సందర్భంగా అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పా యం సత్యనారాయణ జీ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు గొంది లీలా ప్రసాద్ జిల్లా కార్యదర్శి. ఇర్ప ప్రకాష్ విద్యార్థి రాష్ట్ర నాయకులు. వయలకం ఆదినారాయణ లు పాల్గొన్నారు.








# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' మాతృభూమిగా మార్పు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

# అట్టహాసంగా ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్

## ప్రత్యేకమైన టీ షర్ట్‌తో హరీష్ శకర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక అభిమానుల మధ్య సందడిగా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో సినిమా విశేషాలతో పాటు దర్శకుడు హరీష్ శంకర్ ధరించిన ఒక ప్రత్యేకమైన షర్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. హరీష్ శంకర్ ధరించిన నల్లటి షర్ట్ కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, పవన్ కళ్యాణ్‌పై ఆయనకున్న అభిమానాన్ని ప్రతిబింబించింది. ఆ షర్ట్‌పై పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన ఐకానిక్ మేనరిజమ్స్‌తో పాటు 'గబ్బర్ సింగ్', 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలకు సంబంధించిన మాస్ పోస్టర్లు కళాత్మకంగా ముద్రించబడ్డాయి. ముఖ్యంగా షర్ట్ వెనుక భాగంలో పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు ఆయన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులను గుర్తు చేసే గ్రాఫిక్స్ ఉండటం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన షర్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందిస్తున్నారు. హరీష్ శంకర్ తన స్టైల్‌తో పవర్ స్టార్ మాస్ మేనియాను కొత్తగా చూపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ షర్ట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఈ వేడుకలో తనదైన సింప్లిసిటీతో అభిమానుల మనసు గెలుచుకున్నారు. భారీ అంచనాలు ఉన్న సినిమా కార్యక్రమం అయినప్పటికీ, ఆయన చాలా సాధారణంగా వైట్ కుర్తా ధరించి ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా అభిమానులపై ఆయన చూపించే ఆత్మీయత మరోసారి అందరినీ ఆకట్టుకుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఆస్కార్‌లో మెరిసిన ఈషా అంబానీ

సినీ రంగ ప్రతిష్టాత్మక వేడుక 'ఆస్కార్ 2026' అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ఈషా అంబానీ ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషా అంబానీ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్లు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతో పాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదే తొలిసారి. ఆ మధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే





PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656